
# ఇచ్చట సరసమైన ధరలకు చదువులు అమ్మబడును

కె. నాగేశ్వర రావు




కాలేజీలు తెరిచారు. అడ్మిషన్లు ముమ్మరంగా సాగుతున్న రోజులు. అందుచేత ఆఫీసు పని చాలా ఎక్కువగా ఉంది.

బయట స్టూడెంట్స్ గోల. సీటు దొరకని వాళ్ళు ఎవర్ని పట్టుకుంటే పని అవుతుందా అని వాకబు చేస్తున్నారు. సీటు దొరికినవాళ్ళు డొనేషన్ సాధ్యమైనంత తక్కువ కట్టే మార్గం దొరుకుతుందాని చూస్తున్నారు.

పని చూస్తే ఎక్కువగా ఉంది. పైగా లెక్కలతో వ్యవహారం. ఏ మాత్రం హెచ్చుతగ్గులొచ్చినా నారాయణరావు ఉగ్రుడైపోతాడు. బయట గోలని చెవిలో వేసుకోకుండా పనిలో నిమగ్నమై చేస్తుంటే "సార్!" అన్న పిలుపు వినిపించింది. తలెత్తి ఈ లోకంలోకి వచ్చి చూసేసరికి మాసిన బట్టల్లో, చెదిరిన తలతో ఓ యువకుడు కన్పించాడు.

"ఏం కావాలి?" అసంకల్పితంగానే కాస్త విసుగ్గా అడిగాను.

నా కంఠంలోని కాఠిన్యం అతని మనస్సుకు తగిలింది కాబోలు అప్రయత్నంగా ఒక్క అడుగు వెనక్కివేశాడు.

చప్పున నేను ముఖ కవళికల్ని మార్చుకుని "విషయం ఏమిటి?" అని సౌమ్యంగా అడిగాను.

"సార్... సార్! మీరు నన్ను గుర్తుపట్టలేదా సార్?" అన్నాడా యువకుడు.

ఈసారి నిజంగానే నాకు కొంచెం విసుగు, కోపం కలిగింది. ఇంత పెద్ద కాలేజీలో చదువుకునే

స్టూడెంట్స్ సంఖ్య వేలల్లో ఉంది. అలాంటప్పుడు ఇతడెవరో గుర్తుంచుకోవడం ఎంత కష్టం! "అసలు విషయం చెప్పవయ్యా! అవతల బోలెడు పని ఎదురుచూస్తోంది నా కోసం..." కసురుకున్నాను.

"నేను... నేను భార్గవ్‌ని సార్! గుర్తులేదా సార్! శ్రేయస్సు విద్యామందిర్‌లో నేను మొట్టమొదటి విద్యార్థిని! అప్పట్లో మీరూ, నారాయణరావు గారూ నన్ను బాగా చదువుకొమ్మని ప్రోత్సహించి చెప్పేవారు." అన్నాడా యువకుడు.

"అరె... నువ్వా భార్గవ్! ఎలా ఉన్నావ్? ఏమిటి సంగతి? ఆటో వర్క్‌షాపులోనే పనిచేస్తున్నావా?"

"అంతా మీ దయ సార్! ఇప్పుడిప్పుడే బాగా వర్క్ తెలిసింది. స్వంతంగా ఆటోని రిపేరు చేసే స్థితికి వచ్చాను సార్!"

"వెరీ గుడ్! ఏమిటి ఇలా వచ్చావు?"

"మీరు నాకో చిన్న సహాయం చెయ్యాలి సార్! సందేహిస్తూ అన్నాడు భార్గవ్.

నిజానికి ఈ కాలేజీ డైరెక్టర్ నారాయణరావు కూడా భార్గవ్‌కి చాలా రుణపడి ఉన్నాడు. ఒక విధంగా చూస్తే నేను కూడా.. కాని భార్గవ్ అడగబోయే సహాయం ఎలాంటిదో దానికి నేను ఏ మాత్రం దోహదం చెయ్యగలనో నాకు తెలియంది కాదు. ఈ కాలేజీలో నేనొక ఉద్యోగిని మాత్రమే.

"చెప్పు భార్గవ్! నా చేతనైన సహాయం అయితే తప్పకుండా చేస్తాను!" అన్నాను.

"సార్! మా తమ్ముడు సాయిరామ్ టెన్త్‌క్లాసులో జిల్లా ఫస్టు వచ్చాడు సార్. మీరు కాస్త నారాయణరావు గారికి చెప్పి డొనేషన్ లేకుండా సీటిప్పిస్తే మీ మేలు ఈ జన్మలో మర్చిపోలేను సార్!"

"భార్గవ్! ఈ కాలేజ్ ఆఫీసుకు మాత్రమే నేను సూపర్నెంటుని. అడ్మిషన్ల విషయంలో నాకేమాత్రం అధికారం లేదు. పైగా ఇలాంటి విషయాలు నారాయణరావు చెప్పినా వినడు." ఉన్న విషయం స్పష్టంగానే చెప్పాను.

"సార్! ఎప్పుడూ మిమ్మల్ని ఏమీ కోరలేదు. అదీ నాకోసం కాదు సార్ అడుగుతోంది, మా తమ్ముడి గురించి. వాణ్ణిప్పుడు కాలేజీలో చేర్పించకపోతే నా లాగానే వాడి భవిష్యత్తు నిలిచిపోతుంది సార్! డాక్టర్ కావాలని కలలు కంటున్న వాడు నా లాగే ఏ వర్క్‌షాపులోనో వర్కర్‌గా జీవితాంతం పనిచెయ్యాలి సార్. సార్! దయచేసి నారాయణరావుగార్కి చెప్పండి సార్. మా తమ్ముడికి గనుక సీటిస్తే తప్పకుండా వాడు స్టేట్‌ర్యాంక్ సంపాదించి కాలేజీకి మంచిపేరు తెస్తాడని చెప్పండి సార్" ఆవేశంగా అన్నాడు భార్గవ్.

భార్గవ్ ఆవేశం వెనక భయంకరమైన గతం ఉంది. భవిష్యత్తంటే భయం ఉంది. ఒక ప్రతిభ గల విద్యార్థి తనలాగే జీవితాంతం కుమిలిపోతూ, వర్తమానంతో రాజీపడుతూ దినమొక గండంలా అనుక్షణం క్రుంగిపోతాడన్న ఆవేదన ఉంది. అతని కళ్ళ క్రింద అడుగంటిపోతున్న ఆశ నాలోని మానవత్వాన్ని మేల్కొల్పింది. కనీసం నేను చెయ్యగలిగిన పని చేస్తేనయినా నా కర్తవ్యాన్ని నిర్వహించగలిగిన వాడనవుతాను.

"భార్గవ్! అబద్ధం అందంగా ఉంటుంది. అందుకే నేను నీకు నిజం చెప్పాలనే అనుకుంటున్నాను. నువ్వు అనుకుంటున్నట్టు నారాయణరావు మునుపటి మనిషి కాదు. నువ్వు అప్పో సప్పో చేసి డొనేషన్ కట్టినా నీ తమ్ముడికి ఇక్కడ సీటు దొరుకుతుందన్న నమ్మకం లేదు. అయితే నువ్వు ఎలాగోలా ఓ ఐదువేలు డొనేషన్ కట్టగలిగితే, నేను నారాయణరావుతో చెప్పి సీటు ఇప్పించే ఏర్పాటు చేస్తాను. కానీ ఈ విషయంలో నేను హామీ ఇవ్వలేను. నా ప్రయత్నం నేను చేస్తానంతే!" ఉన్న విషయం చెప్పాను.


"ఐదు వేల రూపాయలా సార్? అంత డబ్బు నేను కట్టగలననే అలా అన్నారా?" నిరాశగా అడిగాడు భార్గవ్.

"నిన్ను ఇబ్బంది పెట్టాలని నా ఉద్దేశం కాదు భార్గవ్! ఇప్పటికే ఈ కాలేజీ మంచి పేరు పొందింది. గొప్పగొప్ప వాళ్ళంతా వాళ్ళ పిల్లల్ని ఇక్కడే చేర్చాలని పట్టుబడుతున్నారు. అందు కోసం వాళ్ళు ఎంత డబ్బయినా వెదజల్లడానికి సిద్ధం అయి ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీ తమ్ముడికి డొనేషన్ లేకుండా సీటివ్వడానికి నారాయణరావు ఒప్పుకుంటాడా చెప్పు!" బాధగా అన్నాను.

"నిజమే సార్! లేనిపోని అత్యాశలకి పోవడం నా తప్పే. క్షమించండి సార్! మిమ్మల్ని బాధపెట్టాను. వస్తాను సార్. సెలవు...!" భారంగా అడుగులో అడుగు వేసుకుంటూ భార్గవ్ వెళ్ళిపోయాడు.

మనిషిని బలీయమైన పరిస్థితులు వెంటబడి తరుముతాయి. అతని బాధ తొలగించాలని మనస్ఫూర్తిగా నాకున్నా ఏమీ చెయ్యలేని నా స్థితి. నా ఉద్యోగం మీద నాకే అసహ్యం వేస్తోంది. కాని తప్పదు. నన్ను నమ్ముకున్న భార్యాబిడ్డలు విచిత్రంగా నన్నీ గాడికి కట్టేశారు. ఆలోచనలతోనే అన్యమనస్కంగా పని పూర్తిచేసి గడియారం వంక చూసేసరికి అది ఎనిమిది గంటలు కొట్టింది.

ఇంటికొచ్చాక కూడా నన్ను ఆలోచనలు వెంటాడటం మానలేదు. అయినా ఏ మనిషైనా తన జీవితంలోని, తొలి దుర్భర అనుభవాలను మరచిపోగలడా? ఎవరి వల్లనైతే జీవితంలో స్థిరత్వం లభించి కూడు గుడ్డ దొరికాయో వారిని అంత త్వరగా మరచిపోవడం సాధ్యమేనా? అసలు నారాయణరావులో రక్తమాంసాలున్నాయానన్న సందేహం కలుగుతోంది. భార్గవ్‌కి సంపూర్ణమైన సహాయం అందించి, అతని జీవితానికి, అతని



కుటుంబానికి కూడా సుఖసంతోషాలను సమకూర్చాలని నాలోని అణువణువూ ఆత్రుత పడుతోంది. అలాంటిది నాకన్నా కూడా ఎక్కువ సహకారం పొంది ఎంతో ఎత్తుకి ఎదిగిన నారాయణరావు, నిజానికి భార్గవ్ కోరకముందే అతని కుటుంబాన్ని ఆదుకోవాలి. కాని నారాయణరావు ప్రవర్తన దీనికి భిన్నంగా ఉంది. అతనికి నాలాగ మరచిపోలేని ఆ దారిద్ర్యపు రోజులు గుర్తుకురావా? కేవలం డబ్బు మాత్రమే నారాయణరావుని నడిపిస్తోందా? నారాయణరావు హృదయంలో జ్ఞాపకాలకి, కృతజ్ఞతకి చోటు లేకుండా పోయిందా?

* * *

అవి నేనూ, నారాయణరావు ఉద్యోగ వేటలో విజయవాడ వచ్చిన రోజులు. పి.జి. పూర్తిచేసినా మా ఇద్దరికీ ఎక్కడా ఉద్యోగం దొరకలేదు. చదువుకుంటుండగానే నారాయణరావుకి పెళ్ళి చేసేశారు. ఇంటి దగ్గర్నుంచి కొన్ని నెలల పాటు సరిగానే డబ్బులు అందేవి. కానీ నెలలు గడుస్తున్నకొద్దీ నారాయణరావు అన్నయ్యలు సూటిపోటి మాటలతో ఉత్తర్రాలు రాసేవారు. పాతికేళ్ళొచ్చి, పెళ్ళాంతో పరాయి ఊళ్ళో సంసారం చేస్తున్నా ఇంకా ఇంటిదగ్గర్నుంచి డబ్బులు పంపమంటూ రాస్తే ఎలాగని హేళన చేసి బంధువులకి చెప్పేవారు. రోజురోజుకీ జీవితంలో నిరాశ పెరిగిపోయేది. ఇంతలో నారాయణరావు ఊర్నించి పిడుగులాంటి వార్త - తండ్రి చనిపోయాడని!

పెళ్ళాన్ని తీసుకుని వెళ్లినవాడు నెల రోజుల తర్వాత ఒంటరిగా వచ్చాడు. ఆ పాటికి నేను ఒక ఇంట్లో ట్యూషన్‌కి ఒప్పుకున్నాను. ఇద్దరు మగపిల్లలు. ఒకడు నాల్గవ తరగతి, రెండోవాడు ఆరవ తరగతి. నెలకు ఆరొందలు ఇచ్చేవారు. వెళ్ళగానే కాఫీ, టిఫిను పెట్టేవాళ్ళు. అప్పట్లో అదే మహా ప్రసాదంగా భావించి ఆవురావురుమని తినేవాణ్ణి. ప్రైవేటు కంపెనీలో గుమాస్తాగా చేసే నాన్న తనకు తోచినంత పంపేవాడు. ఏదో ఓ మాదిరిగా నా జీవితం గడిచిపోయేది. కానీ నారాయణరావుకి అదీ లేదు. తండ్రి పోయాక మనిషి మరింత కృంగిపోయాడు.

"ఒరే గోపాల్! నీ జీవితం అంటే నీకు భయం వెయ్యటం లేదురా?" అనడిగాడు ఓ రోజు ప్రకాశం బ్యారేజీ దగ్గర కూర్చుని ఉండగా. నవ్వి "జీవితానికి నేనంటే భయంగా వుందిరా" అన్నాన్నేను. కొన్ని క్షణాల పాటు వాడు ఏమీ మాట్లాడలేదు. "నీ భార్యని నీతో కూడా తీసుకురాలేదెందుకని?" అడిగాను.

"ఆవిడెందుకురా ఈ దరిద్రంలో! నేనే నీకు బరువై కూర్చున్నాను" నారాయణరావు కళ్ళలో సన్నగా వెలుతురు పొర మెరిసింది.

"బాధపడకు నారాయణరావు! రోజులన్నీ ఒకలా ఉండవు".

"నిజం చెప్పావు గోపాల్. ఈ రోజున కనీసం నేను బతక గలుగుతున్నాను. కానీ, రేపు ఆ ఆశ కూడా లేదు" నారాయణరావు గొంతులో నిస్పృహ కన్పించింది.

"నారాయణరావు! ఏం మాటలురా అవి? నేనెప్పుడైనా నిన్ను బాధపెట్టానా చెప్పు. ఒక వేళ తెలియక అలా మాట్లాడి ఉంటే నన్ను క్షమించు! కాని ఒక విషయం మాత్రం గుర్తుంచుకో. మనిద్దరిలో ఏ ఒకరికి ఉద్యోగం ఉన్నా చాలు, మరొకరి బాధ్యత వహించి జీవితాన్ని సాగిద్దాం" చేతిలో చెయ్యి వేసి దృఢంగా అన్నాను.

"లేదురా గోపాల్! నాకు బ్రతకాలని లేదురా. ఒక పక్క నిరుద్యోగం, తండ్రి మరణం, నా భార్య తీరని కోరికలు, ఇంట్లోవాళ్ళు మాట్లాడే అవహేళన కబుర్లు తట్టుకోలేకపోతున్నాను. నలుగురూ ఏమనుకుంటారోనన్న ఇదితో గానీ లేకపోతే మా నాన్న చనిపోయిన రోజే ఉరిపోసుకు చావాలని నేను అనుకున్నాను" ఏడుస్తూ అన్నాడు. నారాయణరావు.

"ఎందుకురా అంత నిరాశ పడతావ్? పోనీ ఒక పని చెయ్యి. ఇప్పుడు నేను చెప్తున్న ఇంట్లో నువ్వే ట్యూషన్ చెప్పు. నేను మా ఊరెళ్ళిపోతాను".

"గోపాల్! నీ మంచితనంతో నన్ను మరింత బాధపెట్టకు. నీ అంత నిర్మలమైన వాణ్ని కాను నేను".

మేముండే గది అద్దె నెలకు రెండొందలు. ఇంటి యజమాని రామారావుగారు చాలా దయార్ద్ర హృదయులు. మా బాధలు చూడలేక అద్దెదేముంది, తర్వాత ఇద్దురులే ముందు ఆ డబ్బులతో వెచ్చాలు తెచ్చుకోండి అనేవాడు. ఒకోసారి పస్తులుండవలసి వస్తే తనే స్వయంగా క్యారేజీ తీసుకుని వచ్చి మేము భోజనం చేసేంతవరకు ఊరుకునేవాడు కాదు మహానుభావుడు.

రోజులు సాఫీగానే గడిచిపోయేవి. "బతకగలడు బడిపంతులు కూడా!" అనిపించుకున్నాం. నారాయణరావు తండ్రి పోయేక అన్నదమ్ముల తగాదాల వల్ల చాలా రోజుల పాటు ఆస్తిపాస్తుల పంపకాలు జరగలేదు.



## దక్షిణ ధృవానికి వెళ్ళివచ్చిన ఏకైక భారతీయుడు

దక్షిణ ధృవానికి వెళ్ళి వచ్చిన ఒకే ఒక్క భారతీయ శాస్త్రవేత్త పరమ్‌జిత్ సింగ్ సెహ్రా. దేశ చరిత్రలో ఎం.వి.పోలార్ సర్కిల్ నౌకలో 21 మంది సభ్యుల బృందం అంటార్కిటికా 1981లో బయలుదేరి వెళ్ళటం అధికారికంగా మొదటిదే అయినా అసలు చరిత్ర 1971లోనే ప్రారంభం అయింది. ఆ సంవత్సరమే పరమ్‌జిత్ సింగ్ సెహ్రా ఆ మంచు ఖండానికి చేరుకున్నారు. భారత్, రష్యాలు సంయుక్తంగా నిర్వహించిన ప్రయోగాలలో పాలు పంచుకోవటానికి ఆయన అక్కడికి వెళ్ళారు.

అంటార్కిటికాలో రష్యన్ శాస్త్రవేత్తలతో కలిసి సెహ్రా 18 నెలల పాటు పరిశోధనలు సాగించారు. 60 రాకెట్లని వాతావరణంలోకి ప్రయోగించారు.

సెహ్రా పరిశోధనాంశాలని అంతర్జాతీయ ప్రాముఖ్యత గల పత్రికలన్నిటితో పాటు 'నేచర్', 'జర్నల్ ఆఫ్ జియో ఫిజికల్ రీసెర్చ్'లలో కూడా ప్రచురింపబడ్డాయి.

పరమ్‌జిత్ సింగ్ సెహ్రా దక్షిణ ధృవానికి వెళ్ళటమే కాకుండా అంటార్కిటిక్ మహా సముద్రాన్ని కూడా చుట్టి వచ్చిన తొలి భారతీయుడు. సెహ్రాకి అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. రాయల్ మిటియొరలాజికల్ సొసైటీ (యు.కె.), అమెరికన్ మిటియొరలాజికల్ సొసైటీ, కెనడియన్ మిటియొరలాజికల్ అండ్ ఓషియనోగ్రాఫిక్ సొసైటీలలో సభ్యత్వం లభించటమే కాక శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా ప్రపంచ వాతావరణ సంస్థతో సహా పలు సంస్థలతో పనిచేసే అవకాశం ఆయనకి లభించింది.

పరమ్‌జిత్ సింగ్ సెహ్రాకి ఇప్పుడు 56 సంవత్సరాలు. లూధియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ సంబంధిత వాతావరణ శాస్త్ర విషయాలని బోధిస్తున్నారు. *

## ఇలా చేసి చూడండి...

కరెంటు బిల్లు చూడగానే మధ్యతరగతి కుటుంబాలకు చుక్కలు కనిపిస్తున్నాయి. కరెంటుతో పని లేకుండా ఏ పనీ చేయలేని పరిస్థితి వచ్చింది. కాబట్టి కరెంటును పొదుపుగా వాడుకుంటే కరెంటు బిల్లు మనకు అందుబాటులోనే ఉంటుంది. మధ్యాహ్నం రూం కొకరు కూర్చుని అన్ని రూముల్లో ఫ్యాన్లు వేసే బదులు అందరూ ఒకే రూంలో కూర్చుంటే కరెంటు ఆదా అవడమే కాకుండా కబుర్లు చెప్పుకుంటుంటే టైం ఇట్టే గడిచిపోయి కాలక్షేపం అవుతుంది. పగటిపూట ఫాన్‌లు, లైట్లు వేయటము మానేసి తలుపులు, కిటికీలు తెరిచినట్లయితే వెలుతురుతో పాటు స్వచ్ఛమైన గాలి వచ్చి మనకు ఆరోగ్యాన్ని చేకూరుస్తుంది. కాలక్షేపానికంటూ అస్తమానము టీ.వి. ఆన్‌చేసి ఎంత చెత్త కార్యక్రమమైనా చూసే బదులు మంచి ప్రోగ్రామ్స్ వచ్చినపుడు మాత్రమే చూసి టీ.వి. కట్టేసి ఏవైనా జనరల్ నాలెడ్జి పుస్తకాలు చదివితే ఎంతో విజ్ఞానంతో పాటు మనసూ ప్రశాంతంగా ఉంటుంది. మిక్సీ ఉంది కదా అని ప్రతి దానికీ మిక్సీ వాడకుండా చిన్నచిన్న రోజువారీ పచ్చళ్ళు రోట్లో నూరుకుంటే కరెంటు ఆదా అవడమే కాకుండా ఒంటికి ఎక్సర్‌సైజుతో పాటు నాలుకకు చక్కటి రుచి కూడా లభిస్తుంది.

బట్టలు ఉతకడం బద్ధకం అంటూ రోజూ వాషింగ్ మెషీన్‌లో బట్టలు వేస్తుంటే తొందరగా పాడవుతాయి. కొద్దిగా ఓపిక తెచ్చుకుని చిన్న చిన్న బట్టలు ఉతుకుతుంటే మన పని మనం చేసుకున్నామన్న తృప్తి కలుగుతుంది. వ్యాయమం అవుతుంది. అలాగే కరెంటు ఆదా చేసిన వారమవుతాము.

సాయంత్రం పూట ఎయిర్ కూలర్ ముందు కూర్చోవడం మాని ఆరుబయట కూర్చుని చెస్‌కానీ, క్యారమ్స్‌కానీ ఆడుకున్నట్లయితే రోజంతా ఉండే టెన్షన్ నుండి రిలీఫ్ పొందడమే కాకుండా చల్లటి గాలి మనసుకు ప్రశాంతత నిస్తుంది..

బోరు ఉంది కదాని నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకున్నట్లయితే ముందుముందు జటిలమయ్యే జలసమస్య కొంతలో కొంత తగ్గించడమే కాకుండా కరెంటును కూడా మిగిల్చినవాళ్ళం అవుతాం.

**- దూడము నర్సింగ్‌రావు**

ఒకరోజు నారాయణరావు మామగారు వెంటనే రమ్మని టెలిగ్రాం ఇస్తే నారాయణరావు వెళ్ళి పది రోజుల తర్వాత భార్యను తీసుకువచ్చాడు. ఆస్తిలో తన వాటాగా యాభైవేల రూపాయలు వచ్చిందని నాతో, ఇంటి ఓనర్ రామారావుగారితో అన్నాడు. వెంటనే రామారావుగారు నారాయణరావుకి ఒక చక్కని సలహా ఇచ్చారు.

నిజంగా ఆ సలహా నారాయణరావు పాలిట వరం. రామారావుగారికి తెలిసిన ఒక పాత బిల్డింగ్ ఖాళీగా ఉంటే దానిలో ఒక చిన్న స్కూలు ప్రారంభింపజేశారు నారాయణరావుచేత. అప్పటికే వాళ్ళ అబ్బాయి భార్గవ్ పెద్ద ఇంగ్లీషు మీడియం కాన్వెంటులో చదువుతూ ఉన్నా తమ మీద ఉన్న నమ్మకంతో, అభిమానంతో భార్గవ్‌ని నారాయణరావు ప్రారంభించిన స్కూల్లోనే చేర్పించి, మిగతావారికి మార్గదర్శకంగా నిలిచారు. భార్గవ్ చేత మొట్టమొదటిసారిగా తరగతి గదిలోకి అడుగుపెట్టించి, ప్రారంభోత్సవం చేయించాడు నారాయణరావు. ఏయేటి కాయేడు పిల్లల సంఖ్య పెరుగుతూ వచ్చింది. స్కూల్‌కి కావల్సిన ప్రభుత్వపరమైన పనులన్నింటికి నారాయణరావుకి రామారావుగారు అండదండలుగా నిలిచారు.

భార్గవ్ ఆ ఏడు పదవ తరగతిలోకి వచ్చాడు. అదే ఏడాది భార్గవ్ గాక మరో ఇరవై మంది విద్యార్థులు మొట్టమొదటి సారిగా పబ్లిక్ పరీక్ష రాయడానికి వెళ్తున్నారు. పెరిగిన వాతావరణం బాగుండడం వల్లనూ, తండ్రి క్రమశిక్షణ వలన భార్గవ్ బాగా చదివేవాడు. సహజమైన తెలివితేటలతో ప్రతి తరగతిలోనూ మొదటి ర్యాంక్ తెచ్చుకునేవాడు. భార్గవ్‌కి ఇంజనీరింగ్ అంటే ఎంతో ఇష్టం. తీరిక దొరికినప్పుడల్లా స్కూటర్ విడిభాగాలను వివరంగా పరిశీలించి చూసేవాడు. రామారావుగారు కూడా అడపాదడపా స్కూలుకొచ్చి పాఠాలు చెబుతున్నప్పుడు పిల్లలు ఏ రకంగా వాటిని గ్రహిస్తున్నారో గమనించి, తగిన సలహాలిచ్చి వెళ్తుండేవారు.

ఆ ఏడాది పబ్లిక్ పరీక్షలు ముగిశాయి. ఫలితాలు తెలిశాయి. ఆశ్చర్యకరమైన ఫలితాలు. ఏనాడూ మేము మా జీవితాల్లో ఊహించని పరిణామాలు. భార్గవ్‌కి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. మా చేతుల మీదుగా పెంచిన మొక్కలకి పుష్పాలు పూచి, పరిమళాలు వెదజల్లుతుంటే ఆ ఆనందం ఎలా వర్ణించగలం? మారుమూలగా, చీకట్లో ఉన్న మా స్కూలు పేరు వార్తల్లోకెక్కింది. భార్గవ్ ఫొటోని, వివరాల్ని అన్ని వార్తా పత్రికల్లో ప్రచురించారు. అన్ని ప్రముఖ టీ.వి. ఛానెల్స్ భార్గవ్ ఇంటర్‌వ్యూ కోసం ఎగబడ్డాయి. మిగిలినవారు కూడా అందరూ ఫస్ట్ క్లాసులో పాసయ్యేరు.

నారాయణరావు ఆనందానికి అవధుల్లేవు. "గోపాల్! ఇక మన జీవితాలకి దిగుల్లేదు" అన్నాడు నా భుజాలను బలంగా నొక్కుతూ.

ఒక్కసారిగా నారాయణరావు జీవితం ఊహించని మలుపు తిరిగింది. పెద్దపెద్దవాళ్ళంతా నారాయణరావు దగ్గర చేరారు. జూనియర్ కాలేజీ ప్రారంభించడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఇంతలో హఠాత్తుగా దుర్వార్త, ఆఫీసు పని మీద హైద్రాబాద్ వెళ్ళిన రామారావుగారు యాక్సిడెంట్‌లో మరణించారని!

జరగాల్సినవన్నీ జరిగాయి. మనిషి పోయిన తరువాత లేని లోటు బయట పడుతుంది. ఆయన బ్రతికుండగా ఒక్కసారైనా కుటుంబాన్ని బాధపడకుండా చూడగలిగినా, రామారావుగారు పోయాక మాత్రం భార్గవ్ వాళ్ళు అష్టకష్టాలని చవిచూశారు. భార్గవ్ ఇంటర్ ఫస్టియర్‌కి వచ్చాడు. నారాయణరావు భార్గవ్ బాధ్యతని స్వీకరిస్తానని ప్రకటించడం అందరికీ ఆనందం కలిగించింది. అయితే దాని వెనక పెద్ద ఆలోచన కూడా ఉందన్న విషయం భార్గవ్‌కు ఇంటర్ పూర్తయ్యాక కాని బయటపడలేదు. భార్గవ్‌కి ఇంటర్‌లో కూడా స్టేట్‌ర్యాంకు వచ్చింది. ఆ విషయాన్ని నారాయణరావు బాగా సొమ్ము చేసుకున్నాడు. పత్రికల్లో భార్గవ్ ఫొటో వేయించి, దానికింద తన పేరు, కాలేజీ పేరు ప్రచురించాడు. దీంతో కాలేజీకి విపరీతమైన డిమాండు వచ్చింది. డొనేషన్ పేరుతో వేలకు వేలు సంపాదించాడు. ఎంత డబ్బయినా చెల్లించి వాళ్ళ పిల్లల్ని ఈ కాలేజీలోనే చేర్పించాలని చాలా మంది ముందుకొచ్చారు. భార్గవ్‌కి ఇష్టమైన ఇంజనీరింగులో అతన్ని చేర్పించి నారాయణరావు ఆదుకుంటాడని ప్రతి ఒక్కరూ అనుకున్నారు. కానీ అప్పటికే డబ్బు, పరపతి అతన్ని పూర్తిగా మార్చివేశాయి.

"నారాయణరావు! నువ్వు ఎక్కడున్నావో, ఎక్కడ్నుంచి వచ్చావో ఒక్కసారి ఆలోచించు. రామారావుగారు ఒక రకంగా ఈ స్కూలుకి తండ్రి. ఆ తండ్రికి పుట్టిన భార్గవ్ తన ప్రతిభతో, సామర్థ్యంతో ఈ స్కూలు పేరుని మొత్తం రాష్ట్రం దృష్టికి తీసుకొచ్చాడు. మనం ఎన్ని జన్మలెత్తినా వాళ్ళ రుణం తీర్చుకోలేం. మనం చెయ్యగలిగిన